“ఎవరైతే ఫజ్ర్ సలాహ్’ను (ఫజ్ర్ నమాజును) ఆచరిస్తారో, వారు అల్లాహ్ రక్షణలో ఉన్నారు

జుందుబ్ బిన్ అబ్దుల్లాహ్ అల్ ఖస్రియ్యి రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఎవరైతే ఫజ్ర్ సలాహ్’ను (ఫజ్ర్ నమాజును) ఆచరిస్తారో, వారు అల్లాహ్ రక్షణలో ఉన్నారు. కనుక మీలో ఎవరూ కూడా అల్లాహ్ రక్షణలో
ఉన్న వానికి ఏ విధంగానూ హాని తలపెట్టరాదు. ఎవరైతే హాని తలపెడతాడో, అతడిని అల్లాహ్ యొక్క ఆగ్రహం చుట్టుకుంటుంది. అతడు ముఖం మీద పడవేసి నరకాగ్ని లోనికి విసిరి వేయబడతాడు”.
[దృఢమైనది] [దాన్ని ముస్లిం ఉల్లేఖించారు]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ఎవరైతే ఫజ్ర్ సలాహ్ ఆచరిస్తారో వారు అల్లాహ్ యొక్క సంరక్షణలో, ఆయన పహరాలో మరియు ఆయన సహాయములో ఉంటారు - అని తెలియజేస్తున్నారు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేసారు – ఫజ్ర్ సలాహ్ ను వదిలి వేయడం ద్వారా లేదా భక్తులపై దాడి చేయడం లేదా వారిపై దౌర్జన్యం చేయడం ద్వారా, అల్లాహ్ యొక్క ఈ వాగ్దానాన్ని భంగ పరచడం లేదా వ్యతిరేకించడం మొదలైనవి చేయరాదని హెచ్చరించినారు. ఎందుకంటే ఎవరైతే అలా చేస్తాడో, అతడు అల్లాహ్ యొక్క వాగ్దానాన్ని భంగ పరిచాడన్నమాట. అటువంటి వాడిని ‘నా హక్కును నీవు ఎందుకు నిర్లక్ష్యం చేసావు’ అని అల్లాహ్ ప్రశ్నిస్తాడు. అల్లాహ్ ఆ విధంగా ఎవరినైతే అడుగుతాడో, అల్లాహ్ అతడిని ముఖంపై పడవేసి నరకాగ్నిలోనికి విసరివేస్తాడు.

https://sunnah.global/hadeeth/te/show/5435